
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
మంగళవారం 14 అక్టోబర్ 2025 పేజీలు 8




# 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలు లక్ష్యం




## రైతుకు కనీస మద్దతు ధర అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు

**విజయవాడ బ్యూరో, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో భారత ప్రభుత్వం ద్వారా 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు, లావు శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు. నగరంలోని పటమట యనమలకుదురు రోడ్డులోని భారత ఆహార సంస్థ ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల 2

జల్జీవన్ పథకం కింద కృష్ణానది నుంచి

# నేరుగా తాగునీరు

## ఎంపీ వల్లభనేని బాలశౌరి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జల్జీవన్ పథకం కింద కృష్ణానది నుంచి నేరుగా పైపులైను ఏర్పాటుతో ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఇంటింటికి సురక్షితమైన తాగునీటిని అందించేందుకు వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక డిపిఆర్ తయారు చేసి అందించాలని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి 2లో




జీఎస్టీ సంస్కరణలతో

## వాణిజ్య రంగానికి కొత్త ఊపు

సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌తో ప్రజలకూ ఎంతో మేలు : ఎమ్మెల్యే బొండా



వివరాలు 2లో...



## జీఎస్టీ సంస్కరణలతో ఎంతో మేలు

మంత్రి కొల్లు రవీంద్ర

వివరాలు 6లో

జడ్పీ కన్వెన్షన్ ఆవరణలో వారం రోజుల పాటు బందర్ బొనాంజా షాపింగ్ ఫెస్టివల్..

స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి 7

# జీఎస్‌టీ 2.0 దోహదం





- జీఎస్‌టీ సంస్కరణలతో ఎంఎస్ఎంఈల్లో నూతనుత్తేజం
- డబుల్ ఇంజిన్ సర్కారుతో సమపాళ్లలో సంక్షేమం, అభివృద్ధి
- గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

(మొదటిపేజీ తరువాయి)



## జీఎస్‌టీ సంస్కరణలతో వాణిజ్య రంగానికి కొత్త ఊపు

**సూపర్ జీఎస్‌టీ - సూపర్ సేవింగ్స్‌తో ప్రజలకు ఎంతో మేలు**

**విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ అర్బన్ పరిధిలో సాంబమూర్తి రోడ్డు, గాంధీనగర్ ప్రాంతంలో గిగ్ వర్కర్లతో ఏర్పాటుచేసిన బైకు ర్యాలీని విజయ వాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు.. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ జీఎస్‌టీ సంస్కరణలతో వ్యాపార వాణి జ్య రంగాలకు కొత్త ఊపు వచ్చిందని.. వినియోగదారులకు పెద్దఎత్తున ప్రయోజనాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0తో ఇటు వ్యాపా రులు, అటు వినియోగదారులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం గిగ్ వర్కర్ల బైకు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ సాంబమూర్తి రోడ్డు నుంచి మాచవరం ఆంజనేయస్వామి ఆలయం మీదుగా తిరిగి సభా ప్రాంగణానికి చేరింది. గిగ్ వర్గానికి సూపర్ జీఎస్టీ ద్వారా కలుగుతున్న ప్రత్యక్ష ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయడమే కాకుండా, కార్మిక వర్గానికి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు వివరాలను కార్యక్రమంలో తెలియజేశారు. జీఎస్‌టీ తగ్గింపు వల్ల ఆన్‌లైన్ ఆర్డర్లు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ జోన్-2 సంయుక్త కార్మిక కమిషనర్ ఎ.రాణి, ఉప కార్మిక కమిషనర్ జి.ధనలక్ష్మి, కార్మిక శాఖ అధికారులు టి.రాజేష్, జీవీ సారథి, కె.రాజకుమారి, వీఎన్ బిందు, కె.అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. స్విగ్గి, జొమాటో, బ్లింకిట్, ర్యాపిడో తదితర ఆన్‌లైన్ వేదికల గిగ్ వర్కర్లు పాల్గొన్నారు.

## జోరు వానలో సైతం స్వర్గీయ మండలికి నివాళులర్పించిన అభిమానులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ అభివృద్ధి ప్రదాత స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు పై అభిమానం ఉప్పొంగింది. జోరు వానలో సైతం గొడుగులు వేసుకొని స్వర్గీయ మండలి విగ్రహానికి నివాళులు అర్పించారు. సోమవారం స్థానిక సెంటర్లో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, తెలుగు జాతి రత్నం స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. సోమవారం ఉదయం నుండే భారీ వర్షం కురుస్తున్నప్పటికీ మోపిదేవి మండలం ఉత్తర చిరువోలులంక గ్రామస్తులు నాయకులు జోరు వానలో సైతం మండలి విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, మోపిదేవి మండల టిడిపి అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, మెరకనపల్లి పీఏసీఎస్ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, కూటమి నాయకులు దేగల రాఘవ, ఆకుల సీతారావమ్మ, బాలు శ్రీనివాస్, గుడివాక నరహరి, షేక్ బాబావలి, బచ్చు ఆదినారాయణ, ఉత్తర చిరువోలులంక కూటమి నాయకులు నడకుదుటి శ్రీనివాసరావు, నడకుదుటి జగదీష్, విశ్వనాథపల్లి కిరణ్ కుమార్, నడకుదుటి రాధాకృష్ణ, జంపాల శ్రీను, రెడ్డౌతు ఆంజనేయులు, చింత నాగేశ్వరరావు, పండు, తాపీ శ్రీను, కొక్కిలిగడ్డ సాంబశివరావు, వడుగు గోవిందరాజులు, వడుగు సుబ్బారావు, విశ్వనాథపల్లి రత్తయ్య, ఉప్పాల వెంకటేశ్వరరావు, ఉప్పాల శ్రీనివాసరావు, మోర్ల శ్రీనివాసరావు, కేశన రాంబాబు, మోర్ల చంద్రయ్య, కొక్కిలిగడ్డ కోటేశ్వరరావు, మోర్ల రమేష్, రెడ్డౌతు కృష్ణ, మోర్ల నాగార్జున, గీతా స్టాలిన్, చింతా రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# 30లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలు లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)



కమిటీ సమావేశాన్ని చైర్మన్, పార్లమెంట్ సభ్యులు, లావు శ్రీ కృష్ణ దేవరాయలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ లావు శ్రీ కృష్ణ దేవరాయలు పాత్రికే యులతో మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర రైతుకు అందించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత ఏడాది ఖరీఫ్‌లో 15.92 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని భారత ఆహార సంస్థ ద్వారా కొనుగోలు చేసా మన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం అనుమ తించిందని తెలిపారు. ఎఫ్ సీఐ నుంచి పంజాబ్ రాష్ట్రం తర్వాత 14 లక్షల టన్నుల బియ్యాన్ని 10 % బ్రోకెన్ తో సేకరించడానికి అనుమతి ఉన్న రెండవ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. గత అనుభవాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ధాన్యం కొనుగోలు పెంచాలని కోరటం జరిగిందని, దానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని పెంచిందన్నారు. గత రబీ సీజ్ లో 9.93 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది రబీలో కొనుగోలు లక్ష్యాన్ని పెంచే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసాయని దాంతో పంట గిగుబడి మరింత పెరిగే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, పల్నాడు జిల్లాల్లో గిడ్డంగుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం స్థలం మంజూరు చేస్తే కొత్త వాటిని భారత ఆహార సంస్థ నిర్మించేందుకు తమ సంసిద్ధతను తెలియజేసిందన్నారు. భారత ఆహార సంస్థ గిడ్డంగుల్లో సోలార్ విద్యుత్ కు 45 మెగా వాట్స్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ప్లానెల్స్ పెట్టుకోగల అవకాశం కలిగి ఉందని వివరించారు. పోషకాలతో కూడిన ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీ: భారత ఆహార సంస్థ ద్వారా ప్రతి నెలా 1.54 లక్షల మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీ అవుతుందన్నారు. ఫోర్టిఫైడ్ రైస్ ను రాష్ట్రంలో 24.47 లక్షల మంది పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం క్రింద, మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని 55,746 అంగన్వాడీ కేంద్రాలకు ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

తొలుత నిర్వహించిన సమీక్షా సమావేశంలో భారత ఆహార సంస్థ కొనుగోలు, నిల్వ, పంపిణీ కార్యకలాపాలపై కమిటీ సభ్యులు, అధికారులతో చైర్మన్ చర్చించారు. రైతులకు ప్రభుత్వం కల్పించిన కనీస మద్దతు ధర ప్రయోజనం కల్పించేలా, ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రయోజనం చేకూర్చే విధంగాను సమీక్షించారు. కమిటీ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, భారత ఆహార సంస్థ ఏపీ రీజనల్ జనరల్ మేనేజర్ విజయ కుమార్ యాదవ్, సివిల్ సప్లైస్ అధికారులు, భారత ఆహార సంస్థ అధికారులు, భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జల్జీవన్ పథకం కింద కృష్ణానది నుంచి నేరుగా సురక్షిత తాగునీరు





(మొదటిపేజీ తరువాయి)

సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, పలువురు ప్రజాప్రతిని ధులతో కలిసి వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల వినియోగంపై ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకర్లతో సమీక్షించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, దివ్యాంగుల సంక్షేమం, గ్రామీణ నీటిపారుదల విభాగం, గృహ నిర్మాణం, వ్యవసాయం, ఇరిగేషన్, విద్య, వైద్య ఆరోగ్యం, రహదారులు భవనాలు, జాతీయ రాష్ట్ర రహదారులు, పరిశ్రమలు, విద్యుత్, పంచాయ తీరాజ్, మత్స్య, మున్సిపాలిటీలు, ఎంపీ నిధులు తదితర శాఖలకు చెందిన కేంద్ర ప్రభుత్వ పథకాల సద్వినియోగం, వాటి అమలులోని సమస్యలపై ఎంపి చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆయా శాఖల జిల్లా అధికా రులు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించి సక్రమంగా సద్విని యోగం చేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఆయా పథకాలకు అర్హత కలి గిన లబ్దిదారులను గుర్తించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. మచిలీపట్నం, అవనిగడ్డ, నాగాయలంక తదితర తీర ప్రాంత మండలాల్లో మత్స్యకారులు అధికంగా ఉన్నారని ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం, ముద్ర పథకాల కింద విరివిగా రుణాలు అందించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే యువ తకు రుణాలను అందించాలని సూచిస్తూ, రైతులు, మత్స్యకారులను సహృద యంతో పరిశీలనలోకి తీసుకుని రుణాలను మంజూరు చేయాలని, గేదెలు, గొ ర్రెల కొనుగోలుకు రుణాలు అందించాలని సూచించారు. అదేవిధంగా త్వరలో మచిలీపట్నం పోర్టు నిర్మాణం పూర్తి కానున్నదని, ఈ నేపథ్యంలో పోర్టు అను సంధాన పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన చర్యల కోసం వైజాగ్ వంటి పోర్టు లను సందర్శించి సంబంధిత పరిశ్రమల ఏర్పాటుకు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద అర్హు లైన లబ్ధిదారులకు సౌరఫలకాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాల లో రైతులు పండించిన పంటను పొలాలలో నుండి బయటకు తెచ్చుకునేం దుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద డొంక రోడ్లను నిర్మించడా నికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అదేవిధంగా ఎక్కువ మొత్తంలో గోకు లం షెడ్లు నిర్మాణాలు చేపట్టాలన్నారు. వికలాంగుల కోసం మూడు చక్రాల సైకిళ్లు, వీల్ చైర్లు, వినికిడి తదితర పరికరాలు అందించేందుకు ప్రాధాన్యత క్రమంలో నిధులు సిఎస్ఆర్ నిధులు అందిస్తామని ప్రతిపాదనలు పంపించా లని సంబంధిత అధికారులకు సూచించారు.జిల్లాలో ఎంతమంది కౌలు రైతు లకు సిసిఆర్సి కార్డులు అందించారని ఎంపీ వ్యవసాయ అధికారులను ప్రశ్నిం చారు. రుణాలు సరిగా మంజూరు చేయడం లేదని తన దృష్టికి వచ్చిందని, దీనిలో సమస్య ఏంటని వ్యవసాయ అధికారులను అడగగా, భూయజమాని ఇదివరకే పంట రుణం తీసుకోవడం వల్ల కౌలుకు తీసుకున్న అదే భూమిపై రెండోసారి రుణాన్ని మంజూరు చేయడానికి బ్యాంకులు నిరాకరిస్తున్నాయని తెలిపారు. ఈ సమస్యపై ఎంపీ స్పందిస్తూ పరిష్కారం కోసం తగిన పరిశోధన చేయాలన్నారు. ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య పరికరాలను గుర్తించి నివేదిక సమర్పించాలని, అందుబాటులోని కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులనిధుల నుంచి వాటిని సమకూరుస్తామన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం లోని పలు గ్రామాల పంట పొలాలలో సముద్రపు నీరు పొలాల్లోకి చేరి చౌడు భూములుగా మారుతున్నాయని, ఈ సమస్యను పరిష్కరించేందుకు నాబార్డు బ్యాంకు వద్ద ఉన్న క్లైమేట్ చేంజ్ నిధులను వినియోగించుకునేందుకు అవకా శం ఉందన్నారు. త్వరలో సంబంధిత అధికారులు ఆ ప్రాంతానికి రానున్నారని, వ్యవసాయ శాఖ అధికారులు వారితో కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేయా లని సూచించారు. కృష్ణానదిపై ప్రకాశం బ్యారేజ్ దిగువన పెనమలూరు మం డలం చోడవరం, అదేవిధంగా మోపిదేవి మండలం బండి కోళ్ల లంక ప్రాంతా లలో మరో రెండు బ్యారేజ్ ల నిర్మాణానికి ప్రతిపాదించామని, పూర్తి డిపిఆర్‌ను సమర్పించాలని అధికారులకు చెప్పారు. ఈ రెండు బ్యారేజీల నిర్మా ణం ద్వారా భవిష్యత్తులో సమీప ప్రాంతాలలో తాగు, సాగునీరు పుష్కలంగా అందించడా నికి అవకాశం ఉంటుందన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా దెబ్బతిన్న పైపులై న్లు, డ్రైనేజీలకు మరమ్మతులు చేపట్టడం లేదని, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి అవ సరమైనచోట్ల మరమ్మతులు చేపట్టాలని జాతీయ, రాష్ట్ర రహదా రుల అధికా రులకు సూచించారు. నగరంలోని గొడుగు పేటలో కమ్యూనిటీ భవన నిర్మాణా నికి రూ.50 లక్షల సిఎస్ఆర్ నిధులను మంజూరు చేశామని, అయితే ఆ నిధు ల మొత్తంతో కేవలం పునాది స్థాయిలో ఆరు పిల్లర్లను మాత్రమే నిర్మించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, దీనిపై తగిన విచారణ చేపట్టాలని కలెక్టర్కు సూ చించారు.కమిటీ కన్వీనర్, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మచిలీ పట్నం- విజయ వాడ జాతీయ రహదారి 65పై రెండు రోజుల్లో విద్యుత్ దీపాల ను పునరుద్ధరిం చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కేవలం 10 సెంట్ల స్థలంలో కొరమీను పెంపకంతో రైతు అధిక ఆదాయం పొందవచ్చని, అందుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలతో కూడిన ఆర్థిక సహకారాన్ని అం దిపుచ్చుకోవాలని, ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని అధి కారులకు సూ చించారు. గత దిశా కమిటీ సమావేశంలో చర్చించిన అజెండా అంశాలపై తీసుకున్న చర్యలను శాఖల వారీగా ఆయన విచారించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ డీసీఎంఎస్ చైర్మన్ బండి రామ కృష్ణ, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, జడ్పిటిసి సభ్యులు పాల్గొన్నారు.

# ఎల్లలు లేని సమాజ నిర్మాణం కమ్యూనిస్టులకే సాధ్యం



## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఎల్లలు లేని సమాజ నిర్మాణం కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే సాధ్యం అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. మోపిదేవికి చెందిన ఆదర్శ కమ్యూనిస్టు, నిస్వార్థ ప్రజా సేవకుడు కామ్రేడ్ కంఠంనేని అచ్యుతరామయ్య 14వ వర్ధంతి చల్లపల్లిలోని శ్రీ చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈశ్వరయ్య మాట్లాడుతూ తను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా జీవించిన మహోన్నత వ్యక్తి కంఠనేని అచ్చుతరామయ్యా మయ్య అని కొనియాడారు. మహిళా సాధికారిక విద్యతోనే సాధ్యమని నమ్మిన అచ్యుతరామయ్య బాలికల విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించారన్నారు. తమ కుమార్తెలను ఉన్నత విద్యావంతులను చేయడమే కాక బాలికల విద్యకు సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. మూడు పర్యాయాలు గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించిన ఆయన కమ్యూనిస్టుల పాలనలో అభివృద్ధి ఏ విధంగా ఉంటుందో చేసి చూపించారన్నారు. రెండు దశాబ్దాల క్రితమే వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి హెలికాప్టర్ ద్వారా పురుగు మందులు పిచికారీ చేసిన ముందుచూపున్న దర్శినికుడు అచ్చుతరామయ్య అన్నారు. విద్య, వ్యవసాయం, అభివృద్ధి, పోరాటం ద్వారా అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు. పీడిత ప్రజలను విముక్తులను చేయడం కమ్యూనిస్టులకు మాత్రమే సాధ్యమవుతుందని నమ్మిన ఆయన చల్లపల్లి జమిందారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించాలని గుర్తు చేశారు. జీవితాలుకాలో 5 ఎకరాల భూమి పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీకి దక్కిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఢిల్లీ నుండి గల్లీ వరకు సాగించిన అనేక పోరాటాల ఫలితంగానే నేడు హక్కులు సాధించుకోగలిగామని పేర్కొన్నారు. అధికారంలో లేకపోయినా అనేక విజయాలు కమ్యూనిస్టుల ఖాతాలో ఉన్నాయని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సాగిన అనేక ఉద్యమాలలో దివి తాలూకా కమ్యూనిస్టుల పాత్ర ఎనలేనిదన్నారు. అచ్యుతరామయ్య కలలుగన్న సమసమాజ స్థాపన కోసం నేటి తరం కమ్యూనిస్టులు పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నైతిక విలువలు కలిగిన కమ్యూనిస్టు నాయకుడు అచ్యుతరామయ్య అన్నారు. పేదవాడికి భూమి దక్కే వరకు పోరాటం చేసింది కమ్యూనిస్టులే అని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీకి బలం లేదని అనేకమంది నాయకులు విమర్శిస్తున్నారని, పేద వర్గాలు ఉన్నంతవరకు కమ్యూనిస్టు పార్టీ సజీవంగా ఉంటుందని తెలిపారు. మోపిదేవి ఎంపీపీ రావి దుర్గా వాణి, మాజీ సర్పంచ్ రావి నాగేశ్వరరావు మాట్లాడుతూ సంపన్న రైతు కుటుంబంలో జన్మించిన అచ్యుతరామయ్య పేదల పక్షాన అలుపెరుగని పోరాటం చేశారన్నారు. మోపిదేవి సర్పంచ్ గా విలువలతో కూడిన రాజకీయాలు చేశారని తెలిపారు. తాము ఏ పార్టీలో ఉన్నా ఆయన నేర్పిన బాటలోనే నడుస్తున్నామన్నారు. తోలుత పార్టీ నాయకులు, కార్యకర్తలు అచ్చుతరామయ్యా చిత్ర పటానికి పూల మాలలు వేసి విప్లవ జోహార్లర్పించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు, ప్రజా నాట్యమండలి రాష్ట్రా నాయకులు ఆర్. పిచ్చయ్య,ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్ర నాథ్ బెనర్జీ, అచ్చుతరామయ్యా కుటుంబ సభ్యులు కంఠంనేని జోత్స్నా దేవి తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన ఎమ్మెల్యే





**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దూళ్ళవానిగూడెం లో వేరువేరు కుటుంబాలను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరామర్శించారు. గ్రామానికి చెందిన చేబ్రోలు తమ్మి కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన గృహమునకు వెళ్ళి ఎమ్మెల్యే పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసారు. అలాగే అదే గ్రామానికి చెందిన నక్క శ్రీను ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా కుమార్ రాజా ఆయన గృహానికి కూడా వెళ్లి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఇరువురు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఎక్సైజ్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన వైసీపీ

## నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పేర్ని నాని

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో కల్తీ మద్యం కారణంగా అమాయక ప్రజలు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు అని ఎక్సైజ్ కార్యాలయం వద్ద వైఎస్సార్సీపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. నిరసనలో పాల్గొన్న వైఎస్ఆర్సీపీ నాయకులు మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ, సారా మంత్రి అంటాడు మేము నాణ్యమైన మందు అమ్ముతున్నాం దాని కోసం ఒక యాప్ ను తీసుకొచ్చామన్నారు. కొన్న వెంటనే స్కాన్ చేసి పరిశీలించుకోండి అని అంటున్నావ్ ఆ సమయంలో పేదవారు టచ్ ఫోన్ లేని వారి పరిస్థితి ఏంటి.కల్తీ మద్యం తాగే వారికి కుటుంబం ఉంటుంది, మద్యం తాగకూడదు అనిచెప్పాలి ఒక వేళ మద్యం తాగకుండా ఉండలేకపోతే నాణ్యమైన మద్యం అయినా ఇవ్వాలన్నారు. దసరా నుండి కరెంట్ ఇచ్చేసి మంచి నీరు ప్రతిరోజు అందిద్దాం అని అన్నారు కానీ మంచి నీటికైన కరువు వచ్చిందోమో కానీ మద్యానికి మాత్రం కరువు రాలేదన్నారు. ప్రతి గల్లీలో ఇంటి ప్రక్కన ఇంట్లో ఎటుచూసినా ఎక్కడ చూసినా మద్యం అమ్మకాలే దయచేసి కల్తీ మందు జోలికి వెళ్లొద్దు.మద్యాన్ని నియంత్రించకుండా విచ్చలవిడిగా మద్యాన్ని అందిస్తున్న ఈ సారా మంత్రిని బర్తరఫ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నగర మేయర్ డిప్యూటీ మేయర్లు కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగం పెంచాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతూ, ప్రోత్సాహకాలు అందిస్తోందని కేంద్ర ప్రభుత్వ సలహాదారు పి. సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు. సోమవారం ఆంధ్ర ప్రదేశ్ సైన్స్ కాంగ్రెస్, కృష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీ, రాడార్ ఎనర్జీ ల వినియోగం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించడం, తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి సాధించవచ్చున్నారు. ప్రకృతి వనరుల నుండి సులభంగా విద్యుత్ ఉత్పత్తి చేయడం ప్రత్యామ్నాయ ఇంధన సంస్థలు ముఖ్య ఉద్దేశమన్నారు. తొలుత రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ మచిలీపట్నం పుట్టి పెరిగిన పి.సుభాష్ చంద్రబోస్ దేశీయంగా, అంతర్జాతీయంగా చేసిన కృషిని, పొందిన సత్కారాలను విశదీకరించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డా.పివీరబ్రంహాచారి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# చల్లపల్లి గ్రామపంచాయతీ జాతీయస్థాయి అవార్డును సాధించాలి



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ చల్లపల్లి స్ఫూర్తి అవనిగడ్డ నియోజకవర్గమంతటా వ్యాప్తిచెం దాలనీ, స్వచ్ఛ అవనిగడ్డ నియోజకవర్గం అయ్యేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కృషిచేయాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. స్వచ్ఛ ఆంధ్ర అవార్డు గ్రహీతలకు చల్లపల్లి చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో చల్లపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2014లో చినుకులా ప్రారంభమైన స్వచ్ఛఉద్యమం వరదలా మారి ఉప్పెనలా మారటంతో స్వచ్ఛతా స్ఫూర్తి ఎందరికో ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో చల్లపల్లిలో మాదిరిగా స్వచ్ఛ కార్యక్రమం ఇంకెక్కడా జరగదనీ, ఏడాదిలో చల్లపల్లి జాతీయస్థాయి అవార్డును అం దుకోవాలని ఆకాంక్షించారు. మొక్కలను బతికించుకోవటం ఎంతోకష్టమనీ, గ్రామాల్లో విచక్షణారహితంగా మొక్కలను నరికిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. గ్రామాల్లో పంచాయ తీ కార్యదర్శుల పాత్ర ప్రముఖమైనదనీ, గ్రామాల్లో ప్రజారోగ్యం కోసం పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ప్రతి శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం మొక్కుబడితంతుగా కాకుండా చిత్త శుద్ధితో చేయాలనీ, ఇకపై ప్రతి మూడవ శనివారం ప్రభుత్వ కార్యాలయాలను సందర్శిస్తాననీ, స్వచ్ఛ సుందర కార్యాలయాలను ఎంపికచేసి నగదు బహుమతి అందిస్తానని ప్రకటించారు. అధికార వ్యవస్థ నిస్తేజం గా మారటం ఆవేదనను కలిగిస్తోందన్నారు. డీపీవో జె.అరుణ మాట్లాడుతూ, కార్యదర్శులు అంకితభావంతో పనిచేయాలనీ, గ్రామాల్లో పరిశుభ్రత కోసం కృషిచేయాలన్నారు. స్వచ్ఛత జీవితంలో భాగం కావాలన్నారు. స్వచ్ఛ అవనిగడ్డ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. స్వచ్ఛ చల్లపల్లి సారథి డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్ మాట్లాడుతూ, స్వచ్ఛచల్లపల్లి సాధించిన మొదటి విజయం ఓడీఎఫ్ సాధించటమనీ, 11 సంవత్సరాలుగా స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం ద్వారా గ్రామంలోపచ్చదనం, హరితవేడుకలు ఇలా ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ వసు బివులను నిషేధించాలని కోరారు. ప్రత్యేకాధికారి పి.సాయిబాబు అధ్యక్షతన జరిగిన సభలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, య ఎవనేత మండలి వెంకట్రామ్, డాక్టర్ పద్మావతి, ఏఎంసీ ఛైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, కార్పోరేషన్ డైరెక్టర్లు బోలెం నాగమణి, పైడిపాముల స్వప్న, ఎంపీపీ కోట విజయరా ధిక, వైస్ఎం పీపీ పిట్టి వెంకటేశ్వరమ్మ, ఎంపీడీవో ఆనందకుమారి, సీఐ ఈశ్వరరావు, ఎస్ఐ సుబ్రహ్మణ్యం, సొసైటీ ఛైర్మన్ యార్లగడ్డ లంకబాబు, టీడీపీ నేత యార్లగడ్డ శ్రీనివాసరావులతోపాటు ప్రజాప్రతినిధులు, నియోజకవర్గంలోని కార్యదర్శులు, స్వచ్ఛ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అవార్డుగ్రహీతలకు ఘన సన్మానం

స్వచ్ఛఆంధ్ర రాష్ట్రస్థాయి అవార్డు సాధించిన సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, కార్యదర్శి పివి. మాధవేంద్రరావు, మన కోసం మనం ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్–డాక్టర్ పద్మావతి దం పతులు, చల్లపల్లి ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బిఎస్. ఆర్.శ్రీనివాస్, అంగన్వాడీ కార్యకర్త షేక్ ముంతాజ్ బేగం, గ్రీన్ అంబాసిడర్ సొంతల జయలక్ష్మిలతోపాటు నాగాయలంక సర్పంచ్ కైతేపల్లి అం కాలు, కార్యదర్శి పవనకుమార్, మోపిదేవి గ్రీన్ అంబాసిడర్ కర్లపూడి కోటేశ్వరరావులను ఎమ్మెల్యే, డీపీవోలు ఘనంగా సన్మానించారు.



## ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తనివ్వకూడదు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను, విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం నిర్వహించారు. ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 13 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 5, ఇంజనీరింగ్ 7, హార్టికల్చర్ 1 మొత్తం కలిపి 13 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానెర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, పర్యవేక్షణ ఇంజనీర్ పి. సత్యకుమారి, ఇంచార్జ్ పర్యవేక్షణ ఇంజనీర్లు శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ.శ్రీధర్, బయాలజిస్ట్ కామేశ్వరరావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.ఎస్ సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని ఎంఈఓ 2 ఈఎల్సి కేశవరావు అన్నారు. మండలంలోని వివిధ ప్రాథ మిక, ఉన్నత, గురుకుల పాఠశాలల్లో 2025 మెగా డిఎస్సి ద్వారా ఎంపికైన నూతన ఉపాధ్యాయులు సోమవారం మండల విద్యాశాఖాధికారి కేశవరావు సమక్షంలో విధులలో చేరారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో 10మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల్లో 5 గురు వ్యాయామోపాధ్యాయులు, ఇద్దరు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, క్లస్టర్ ఉన్నత పాఠశాలల్లో 7గురు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, ఇద్దరు క్లస్టర్ స్కూల్ అసిస్టెంట్‌లు, కృష్ణారావుపాలెం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో ఒక భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ముగ్గురు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యా యులు, ముగ్గురు స్కూల్ అసిస్టెంట్ లు విధులలో చేరినట్లు తెలిపారు. మం డలంలో 32 మంది ఉపాధ్యాయులు నూతనంగా ఉపాధ్యాయ బాధ్యతలు తీసుకున్నారన్నారు. వారిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి కేశవరావు, కొండూరు జిల్లా పరిషత్ ఉన్న తపాఠశాల ప్రధానోపాధ్యాయులు డిజేయం డి.ప్రసాదరావు అభినందించారు.

## కొత్త ఉపాధ్యాయులకు గన్నవరం యుటిఎఫ్ ఆధ్వర్యంలో హార్దిక స్వాగతం



**ఉంగుటూరు (గన్నవరం), అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలంలోని వివిధ పాఠశాలల్లో ఇటీవల నియమితులైన ఆరుగురు కొత్త ఉపాధ్యాయులకు యుటిఎఫ్ గన్నవరం శాఖ హార్దిక స్వాగతం పలికింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సేవా పుస్తకాలు అందించడమే కాక, యుటిఎఫ్ సభ్యత్వాన్ని కూడా అందజేశారు. ఈ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దావాజిగూడెం, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల గన్నవరం, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గన్నవరం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గొల్లనపల్లి పాఠశాలల్లో జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎం. వరప్రసాద్ మాట్లాడుతూ, కొత్తగా సేవలో చేరిన ఉపాధ్యాయులందరికి శుభాకాంక్షలు. విధి నిర్వహణలో ఎలాంటి సహాయం కావాలన్నా, యుటిఎఫ్ ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ మండల నాయకులు వి. రవిబాబు, తాతా శ్రీనివాసరావు, డి.కుమార్, ఎన్.సుజశ్రీ, డి. బాలసుబ్బమ్మ, సిహెచ్. రత్నకుమారి, ఎవి.రంగారావు, ఎం.నారాయణ రావు, డి.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం చూపాలి

### అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

### పీజీఆర్ఎస్‌కు గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు హాజరైన అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం లభించేలా కృషి చేయాలని అధికారులకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... పీజీఆర్ఎస్ అర్జీదారులతో సంబంధిత అధికారులు నేరుగా మాట్లాడాలని చెప్పారు. సరైనవిధంగా ఎండార్స్మెంట్లు ఇవ్వాలని, అర్జీదారులతో అధికారుల ప్రవర్తన విషయంలో మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చేలా చిత్తశుద్ధి, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. మార్గదర్శకాలు పాటించడంలో ప్రవర్తన పరంగా కొందరు అధికారులలో లోపాలు కనిపిస్తున్నాయని వీటిని సరిదిద్దుకోవాలన్నారు. వీటిని సరిదిద్దుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫిర్యాదుల ఆడిటింగ్ సక్రమంగా పూర్తి చేయాలని, సమస్య పరిష్కార అధికారి (గ్రీవెన్స్ రెడ్రెస్సల్ అథారిటీ) స్వయంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు. అర్జీదారుల నుంచి వచ్చిన ప్రతి ఫీడ్ బ్యాక్ ను నిశితంగా పరిశీలించి సంబంధిత అధికారికి సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మక పీజీఆర్ఎస్ కార్యక్రమానికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

**పీజీఆర్ఎస్‌కు మొత్తం 153 అర్జీలు**

సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో మొత్తం 153 అర్జీలు అందాయి. వీటిలో రెవెన్యూ శాఖ కు సంబంధించి అత్యధికంగా 52 అర్జీలు, విజయవాడ నగరపాలక సంస్థకు 19, పోలీస్ 18, డీఆర్‌డీఏ 10, పంచాయతీరాజ్ శాఖ 9, రవాణాశాఖకు 8, ఆరోగ్యశాఖకు ఏడు అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 72 ఫిర్యాదులు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో సోమవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదేశాలు మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 72 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాధాలకు, నగదు లావాదేవీలకు సంబంధించినవి 41, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 04, కొట్లాటకు సంబంధించినవి 01, వివిధ మోసాలకు సంబంధించినవి 03, మహిళా సంబంధిత నేరాలకు సంబంధించి 06, దొంగతనాలకు సంబంధించి 02, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 15, మొత్తం 72 ఫిర్యాదులును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

# కూటమి నేతల కనుసన్నల్లో కల్తీ మద్యం








**మొవ్వ, మేజర్ న్యూస్ :** కూటమి నేతల కనుసన్నల్లోనే కల్తీ మద్యం తయారుచేసి ప్రజల మానప్రాణాలను హరిస్తున్నారని మాజీ శాసనసభ్యులు, పామర్రు నియోజకవర్గ సమన్వయకర్త కైలే అనిల్ కుమార్ ఆరోపించారు. కూటమి నేతలు తయారుచేసిన కల్తీ మద్యం తాగి ప్రజలు ప్రాణాలు కోల్పోతుంటే కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సోమవారం మాజీ శాసనసభ్యులు అనిల్ కుమార్ మండల కేంద్రమైన మొవ్వలోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఎక్సైజ్ కార్యాలయానికి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీగా వెళ్లి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లా డుతూ కూటమి నేతల కనుసన్నల్లో కల్తీ మద్యం తయారుచేసి వారి ధన దాహా నికి అమాయక ప్రజలు బలవుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారుతున్న కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిం చడం ఎంతో శోచనీయమన్నారు. కూటమి నేతల కనుసన్నల్లో గ్రామాల్లో బెల్ట్ షాపులు కుటీర పరిశ్రమలుగా తయారయ్యేన్నారు.

రాష్ట్రంలో పేద ప్రజల జీవనం దు ర్భరంగా తయారయ్యిదన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో అన్ని వర్గాలు ఆనందంగా ఉన్నాయని, కానీ నేటి కూటమి ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో అన్ని వర్గాల జీవన స్థితిగతులు దుర్భరంగా మారయ్యాయన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలను నట్టేట ముచ్చిన ఘనత కూటమి నేతలకే దక్కుతుందని అనిల్ కుమార్ విమర్శించారు. తొలుత మొవ్వ ఎక్సైజ్ సీఐ వరాల రాజుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే ఇందిరా జెడ్పిటిసి సభ్యులు ఆర్ పార్వతి పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.




## మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వస్త్రదానం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వస్త్రదానం దాదాపు వెయ్యి మందికి పైగా మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ ప్రజలకు దుస్తులు పంపిణీ చేశారు. మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2న జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం భాగంగా,మీ పాత బట్టలు మరికొందరికి కొత్త బట్టలు అనే నినాదంతో మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజల సహకారంతో మంచి స్థితిలో ఉన్న పాత దుస్తులను సేకరించారు. సేకరించిన ఆ దుస్తులను ఇటీవల నారాయణపురం యానాదుల కాలనీ,ఉల్లింగిపాలెం పేదల కాలనీ, రైలుపేట వైఎస్ఆర్ కాలనీ ప్రాంతాలలో నివసించే సుమారు 400 మంది పిల్లలు, 600 మంది మహిళలు, పురుషులుకు అవసరానికి అనుగుణంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైత్రి ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉంటుంది. వసతిగృహాల్లో ఉన్న బాలబాలికలకు అన్నదాన కార్యక్రమాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు రక్తదానం, పర్యావరణహితం కోసం మొక్కల నాటడం వంటి అనేక కార్యక్రమాలతో ఫౌండేషన్ విశేష ఆదరణను పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు వేణు కుమార్, గౌరవాధ్యక్షులు వరప్రసాద్, ఉపాధ్యక్షులు రిలాక్స్ టి. ప్రసాద్, ఫుడ్ కమిటీ చైర్మన్ అనిల్ సభ్యులు సుధీంద్ర కుమార్ పాల్గొన్నారు.

## కోటక్ బిజ్‌ల్యాబ్స్ సీజన్-2 ప్రారంభం




**గుంటూరు మేజర్ న్యూస్ :** కోటక్ బిజ్ ల్యాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ సీజన్-2 ప్రారంభిస్తున్నట్లు కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ ప్రకటించింది. ఇది లోతైన మార్గదర్శకత్వం, మార్కెట్ యాక్సెస్, ఉత్ప్రేరక నిధులతో ప్రారంభ ఆదాయ దశ స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడానికి రూపొందించబడిన తన ప్రధాన సీఎస్ఆర్ చొరవ సాహసోపేత విస్తరణ. నవంబర్ వరకు జరిగే ఈ సీజన్-2 భారతదేశం అంతటా 75 పైగా స్టార్టప్‌లకు మద్దతు ఇస్తుంది. ఇది ప్రధానంగా డీప్-టెక్, సస్టైనబిలిటీ, క్లీన్ ఎనర్జీ, ఫిన్‌టెక్, డిజిటల్ టెక్నాలజీ, ఎడ్‌టెక్, అగ్రి టెక్, హెల్త్‌టెక్‌పై దృష్టి సారిస్తుంది. ఈ కార్యక్రమం ఉత్తర, దక్షిణ, పశ్చిమ, మధ్య భారతదేశంలో తన దేశవ్యాప్త ఉనికిని విస్తరిస్తుంది. ఇప్పటికే భాగస్వాములుగా ఉన్న ఐఐఎంఏ వెంచర్స్, ఎన్ఎస్ఆర్సీఈఎల్-ఐఐఎం బెంగళూరు, టీ-హబ్ లతో పాటుగా ఐఐటీ దిల్లీకి చెందిన ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ ను కొత్త ఇంక్యుబే షన్ భాగస్వామిగా స్వాగతించింది. కాగా, సీజన్-2 కోసం డీపీఐఐటీ-రిజిస్టర్డ్ స్టార్టప్‌లకు దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయి.

## 14 మంది నూతన ఉపాధ్యాయుల బాధ్యతల స్వీకరణ



**పెడన, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ రిక్రూట్మెంట్లో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలల్లో కొత్తగా నియామకమైన 14 మంది ఉపాధ్యాయులు సోమవారం బాధ్యతలు మండల విద్యాశాఖ అధికారి సలోమి తెలిపారు . ఈ మేరకు జిల్లా విద్యాశాఖ ఉత్తర్వులతో ఈ నెల 9, 10న నిర్వహించిన కౌన్సిలింగ్ ద్వారా పోస్టులు కేటాయించారు. ఎంపికైన ఉపాధ్యాయులు పోస్టుల వారీగా 6 తెలుగు ఎస్జీటీలు, 2 ఉర్దూ ఎస్జీటలు, 1 ఇంగ్లీష్, 1 భౌతిక శాస్త్రం, 2 సోషల్, 2 వ్యాయామ ఉపాధ్యాయులుగా చేరారు.

# జీఎస్టీ సంస్కరణలతో ఎంతో మేలు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, ప్రజల ఆదాయం పెరిగిందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బందర్ బొనాంజా షాపింగ్ ఫెస్టివల్ ను మంత్రి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తదితరులతో కలిసి షాపింగ్ ఫెస్టివల్ ను ప్రారంభించారు. అనంతరం మంత్రి, కన్వెన్షన్ హాల్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోల్డ్ గోల్డ్ ఆభరణాలు, అదేవిధంగా ఆఫ్కో, కలంకారి వస్త్రాలు, వ్యవసాయ డ్రోన్లు, పిచికారి యంత్రాలు, ఔషధాలు, రిఫ్రిజిరేటర్లు, ఏసీలు, టెలివిజన్లు, వాషింగ్ మిషన్లు, స్టేషనరీ, హెల్త్ ఇన్సూరెన్స్, నిత్యవసర సరుకులు తదితర స్టాళ్లను వారు సందర్శించి, ఆయా వస్తువులు గతంలోని ధరలకు, ఇటీవల జీఎస్టీ తగ్గింపుతో వచ్చిన ధరల వ్యత్యాసాలను అమ్మకందారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. కన్వెన్షన్ హాల్ వెలుపల వరి కోత యంత్రాలు, ట్రాక్టర్లు, కార్లు, ద్విచక్ర వంటి వాహనాలు ప్రదర్శనగా ఉంచగా వాటిని సందర్శించి ధరల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎన్డీఏ ప్రభుత్వం వస్తు సేవల పన్ను (జిఎస్టి) తగ్గించి ప్రజలకు పన్నుల భారం నుంచి ఉపశమనం కలిగించిందన్నారు. గతంలో కమర్షియల్, సెంట్రల్, స్టేట్, వ్యాట్ వంటి అనేక పన్నులు ఉండేవని, అయితే 2014లో ఒకే దేశం ఒకే పన్ను విధానంతో నాడు కేంద్ర ప్రభుత్వం జిఎస్టి అమలు చేసిందని ఆయన గుర్తు చేశారు. ఈ విధానంలో కేంద్ర ప్రభుత్వమే పన్నులను వసూలు చేసి రాష్ట్రాలకు వాటాలను పంపిణీ చేస్తుందని మంత్రి తెలిపారు. జీఎస్టీ విధానం వల్ల బ్లాక్ మార్కెట్ అరికట్టడం జరిగిందని, దానివల్ల దేశ ఆదాయం పెరిగిందన్నారు. పెరిగిన ఆదాయాన్ని ప్రజలకు పంచాలనే ఉద్దేశంతోనే జీఎస్టీ సంస్కరణలు చేపట్టి సూపర్ జిఎస్టితో సూపర్ సేవింగ్స్ అందించామన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 8 వేల కోట్ల ఆదాయాన్ని కోల్పోతున్నప్పటికీ అది ప్రజల ఆదాయంగా చేరిందన్నారు. నిత్యావసర వస్తువులపై జీఎస్టీ పూర్తిగా ఎత్తివేయడం శుభపరిణామన్నారు. ఔషధాలపై 18 శాతం నుండి శాతానికి తగ్గింపు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల మందులపై 12 శాతం నుండి సున్నా శాతానికి జీఎస్టీ తగ్గింపు పేదలకు మరింత తోడుగా నిలుస్తుందన్నారు. హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌పై 18 శాతం జీఎస్టీని పూర్తిగా రద్దు చేయడం ప్రజల జీవన ప్రమాణాలను మరింతగా పెంచుతుందన్నారు. గతంలో లక్ష రూపాయల పాలసీ తీసుకుంటే రూ.18 వేలు ట్యాక్స్ పోయేది, ఇప్పుడు ఆ మొత్తమంతా ప్రజల చేతిలోనే మిగిలిపోతోందన్నారు. వ్యవసాయ పరికరాలపై కూడా ఈ ప్రభావం భారీగా ఉంటుందన్నారు. ట్రాక్టర్లలో రూ.40 వేల నుండి రూ.80 వేల వరకు ఆదా అవుతుందని, డ్రోన్లపై రూ.10 లక్షల విలువ ఉన్నప్పుడు దాదాపు రూ.60 వేల వరకు తగ్గింపు లభిస్తోందన్నారు. ఏసీలు, ఫ్రిజ్లపై 10 శాతం వరకు ఆదా అవుతుందని తెలుపుతూ, కార్లపై జీఎస్టీని 28 శాతం నుండి 18 శాతానికి తగ్గడంతో సామాన్యులకు సొంత కారు కల సులభతరం అవుతోందన్నారు. జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలపై పట్టణ స్థాయి నుంచి గ్రామాల స్థాయి వరకు విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నామన్నారు. ఆ ప్రచారంలో భాగంగా జెడ్పీ కన్వెన్షన్ హాల్లో వారం రోజుల పాటు షాపింగ్ ఫెస్టివల్ ఏర్పాటు చేసి ఏ వస్తువులపై ఎంతమేర ధరలు తగ్గాయని అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 13వ తేదీ నుంచి 19వ తేదీ వరకు వారం రోజులు పాటు ఈ షాపింగ్ ఫెస్టివల్ జరుగుతుందని, ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ప్రజలను కోరారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్డీఏ ప్రభుత్వం పన్నులను తగ్గించి ప్రజల ఆదాయాన్ని పెంచిందని అన్నారు. ప్రపంచంలో పన్నులు తగ్గించిన దేశం భారతదేశం అని పేర్కొంటూ, దేశంలో మొట్టమొదటిసారిగా జిఎస్టి తగ్గించి వ్యవసాయ పనిముట్ల దగ్గర నుంచి బీమా వరకు ధరలు తగ్గించి ప్రజలకు ఎంతో మేలు చేశారని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో దేశ ఆదాయం తగ్గినప్పటికీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ ప్రతి సామాన్యుడు ఆనందకరమైన జీవితం గడపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జిఎస్టి తగ్గించి లబ్ధి చేకూర్చిందన్నారు. వాటి ప్రయోజనాలు ప్రతి ఒక్కరికీ అందాలనే లక్ష్యంతో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ద్వారా వాటిపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో నగరంలో బందర్ బొనాంజా షాపింగ్ ఫెస్టివల్ కార్యక్రమం వారం రోజులు పాటు నిర్వహిస్తున్నామని తెలుపుతూ, తగ్గిన జిఎస్టి ధరల ప్రయోజనాన్ని పొందే విధంగా అవగాహన కల్పించాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. జిఎస్టి ధరల తగ్గింపు ద్వారా ప్రజలు వస్తువుపై చేసే ఖర్చు తగ్గటంతో పాటు పొదుపు పెరుగుతుందని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో జీఎస్టీ ప్రచార కమిటీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కల్పన, అడిషనల్ కమిషనర్ బాబురావు, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, మెప్మా పీడీ సాయిబాబు, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ తదితర కూటమి నాయకులు, వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దొంగ మద్యం వ్యాపారంలో వైసీపీ ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ రెడ్డి హస్తం కూడా వుంది

**విజయవాడ మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ జిల్లాలో వున్న ప్రముఖ వైసిపి నాయకులందరితో పాటు దేవినేని అవినాష్, పేర్ని నాని, జోగి రమేష్, వెల్లంపల్లి శ్రీనివాస్ హస్తం దొంగ మద్యం వ్యాపారంలో వుంది. ఈవిషయం త్వరలోనే బయటపడి వీరికి శిక్ష పడటం ఖాయమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ పున్నమి ఘాట్-బేరం పార్క్ వద్ద గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ దొంగ మద్యం పేరుతో వైసిపి ఆడిన డ్రామా పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వైసిపి నాయకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దొంగచాటుగా దొంగ మద్యం అమ్మించిన వైసిపి మరో కొత్త డ్రామాకు తెర తీసిందన్నారు. గత వారం రోజులుగా వైసిపి నాయకులు దొంగ మద్యం పేరుతో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని అల్లరి చేయటానికి ప్రయత్నించి విఫలం చెందిందన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దొంగ మద్యాన్ని ఎక్కడికక్కడ కట్టడి చేశామన్నారు. వైసిపి నాయకులు సౌతాఫ్రికాలో ఒక గదిలో దొంగ మద్యం ఏ విధంగా తయారు చేస్తున్నారో అదే విధంగా ఇబ్రహీంపట్నంతో పాటు రకరకాల ప్రదేశాలలో తయారు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వైసిపి దొంగ మద్యం డ్రామాను ఎన్డీయే కూటమి నాయకులు కట్టడి చేయటమే కాకుండా..దొంగ మద్యం వెనక వున్న నేరస్థులను బయటి తీసుకురావటం జరిగింది . ఈ కేసులో పట్టుబడిన ఎ1 ముద్దాయి



వైసిపి కి బాగా కావాల్సిన వ్యక్తి...ఆ వ్యక్తి వెనక వైసిసి గజదొంగలు, బందిపోట్లు అందరూ వున్నారన్నారు. ఈ కేసులో వైసిపి ముఖ్య నాయకుల్లో ఒక పేరు బయటికి వచ్చిందని, మిగిలిన వారందరి పేర్లు త్వరలో బయటికి వస్తాయన్నారు. ఇక్కడ దొంగ మద్యం వ్యాపారం 2022 నుంచి ఇక్కడ జరుగుతోందన్నారు . రాష్ట్రంలో దొంగ మద్యం వ్యాపారం చేయాలనుకున్న వారి కుట్రలు అన్ని బయటికి వస్తున్నాయని తెలిపారు. .ఈ గజదొంగలకు ముఠా నాయకుడు ఎమ్మెల్యే జగన్ రెడ్డి హస్తం కూడా వుందన్నారు. త్వరలోనే ఎమ్మెల్యే జగన్ రెడ్డి షేర్ ఎంతో, వైసిపి నాయకుల షేర్ ఎంతో తెలుతుందని, తప్పకుండా వాళ్లకి శిక్ష పడుతుందన్నారు. వైసిపి ఎమ్మెల్యే జగన్ రెడ్డి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పులివెందుల్లో ఓడిపోవటం ఖాయమన్నారు.

# స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి జీఎస్‌టీ 2.0 దోహదం





**జీఎస్‌టీ సంస్కరణలతో ఎంఎస్ఎంఈల్లో నూతనుత్తేజం**

**డబుల్ ఇంజన్ సర్కారుతో సమపాళ్లలో సంక్షేమం, అభివృద్ధి**

**గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి జీఎస్‌టీ 2.0 సంస్కరణలు చోదక శక్తిగా నిలుస్తాయని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. సోమవారం నగరంలోని పున్నమిఘాట్ వద్ద ఎంపీ కేశినేని శివనాథ్.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, జీఎస్‌టీ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ తదితరులతో కలిసి గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందుతోందని.. జీఎస్‌టీ సంస్కరణలతో వాణిజ్య, వ్యాపార రంగాలు అభివృద్ధి దిశగా పయనిస్తాయన్నారు. జిల్లాలో 67 శాతం వాటా కలిగిన సేవారంగం మరింత అభివృద్ధికి ఈ జీఎస్‌టీ సంస్కరణలు దోహదం చేస్తాయన్నారు. నగర ప్రజలు ఈ ఫెస్టివల్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోజువారీగా మనం ఉపయోగించే అనేక వస్తువులపై జీఎస్టీ బాగా తగ్గిందని.. జీఎస్‌టీ తగ్గుదలతో జరుగుతున్న ఆదాను పండగలా జరుపుకుంటున్నామని, రాష్ట్రంలో దాదాపు 50 వేల సమావేశాల ద్వారా ప్రజలకు పెద్దఎత్తున జీఎస్‌టీ 2.0 ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.

**ప్రత్యేక ఆఫర్లు, లక్కీడ్రాలతో షాపింగ్ ఫెస్టివల్: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

జీఎస్‌టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు జరుగుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించే క్రమంలో సోమవారం నుంచి ఈ నెల 19వ తేదీ వరకు జరిగే గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్‌కు ప్రజలు వచ్చి.. ఎంచక్కా షాపింగ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ ఫెస్టివల్‌లో రోజువారీ లక్కీడ్రాలతో పాటు మెగా డ్రా తీయడం జరుగుతుందని.. వ్యాపార, వాణిజ్య సంస్థలు కూడా ప్రత్యేక ఆఫర్లు ప్రకటించాయన్నారు. సూపర్ జీఎస్టీతో రాష్ట్ర ప్రజలకు దాదాపు రూ. 8 వేల కోట్లు, ప్రతికుటుంబానికి నెలకు రూ. 6 వేలు నుంచి రూ. 12 వేల వరకు ఆదా అవుతుందని వివరించారు. సామాన్యులకు ఎంతో మేలు జరుగుతోందని.. స్థూల విలువ జోడింపు (జీవీఏ), తలసరి ఆదాయం పెరుగుదలకు ఈ సంస్కరణలు దోహదం చేస్తాయన్నారు.

జీఎస్‌టీ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలపై గతంలో 28 శాతం జీఎస్టీ ఉండగా జీఎస్‌టీ 2.0 సంస్కరణలతో అది 18 శాతానికి తగ్గిందన్నారు. సబ్బులు, టూత్‌పేస్టులు, వంటనూనెలు, డిటర్జెంటులు వంటి నిత్యావసర ఎఫ్ఎంసీజీ వస్తువులపై గతంలో 18 శాతం జీఎస్టీ ఉండగా అది 5 శాతానికి తగ్గిందని వివరించారు. బీమా, ఆరోగ్య పాలసీలపై గతంలో 18 శాతం జీఎస్టీ ఉండగా అది నేడు సున్నా శాతం అయిందన్నారు. ఈ ప్రయోజనాలను ప్రజలకు వివరించే క్రమంలో ఈ షాపింగ్ ఫెస్టివల్‌ను ఏర్పాటుచేశామని.. ఈ ఫెస్ట్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, రోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఫుడ్ స్టాళ్లు, ఫన్ గేమ్స్ వంటివి ఉంటాయని వివరించారు. ప్రతిఒక్కరూ భాగస్వాములై ఈ ఫెస్ట్‌ను విజయవంతం చేయాలని కోరారు.

గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ ఈ నెల 19వ తేదీ వరకు జరగనుండగా.. ఫెస్టివల్‌లో ఏర్పాటుచేసిన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వస్తువులతో పాటు కార్లు, బైకులు తదితర వాహనాల స్టాళ్లు, స్థానిక హస్తకళాకారులు, లీడ్ బ్యాంకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుచేసిన స్టాళ్లను అతిథులు సందర్శించారు. షాపింగ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, జిల్లా పరిశ్రమల అధికారి పి.మధు, డీఈవో యూవీ సుబ్బారావు, ఎల్‌డీఎం కె.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## భువనేశ్వరికి 'డిస్టింగ్విష్ ఫెలోషిప్' అవార్డు గర్వకారణం

**మా సోదరికి అవార్డు రావటం సంతోషదాయకం : ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ**



విజయవాడ, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి, దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) కుమార్తె నారా భువనేశ్వరికి 'డిస్టింగ్విష్ ఫెలోషిప్' అవార్డ్ లభించటం ఆమె ప్రతిభకు నిదర్శనమని ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ కొనియాడారు. భువనేశ్వరికి లండన్ కు చెందిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ 'డిస్టింగ్విష్ ఫెలోషిప్' అవార్డు ను ప్రకటించింది. ఈనేపథ్యంలో ఆమె సోదరుడు రామకృష్ణ సోమవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా నందమూరి ఇంట మహాలక్ష్మి, నారా వారి గృహలక్ష్మి, మహిళా లోకానికి ప్రియమైన ఆడపడుచు నారా భువనేశ్వరికి అవార్డు రావటం ఎంతో సంతోషంగా, ఆనందంగా ఉందన్నారు. ఆమె ప్రజలకు, సమాజానికి అందిస్తున్న సేవలు గాను, మా తండ్రి ఎన్టీఆర్ పేరిట ఎన్టీఆర్ ట్రస్ట్, ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు తరపున రక్తదానం కన్నా మించిన దానం లేదని ఎంతో మంది ప్రాణాలు కాపాడటంతోపాటు, ఎన్టీఆర్ మోడల్ స్కూల్ ద్వారా అనాథ పేద పిల్లలను చేరతీసి వారందరికీ ఉచితంగా విద్యనందించి, ఆ పిల్లలకు మంచి ఉద్యోగం భవిష్యత్తు కల్పించటం వంటి సేవలను వెలకట్టలేనివన్నారు. మరోవైపు హెరిటేజ్ ఫుడ్స్ సంస్థను విజయవంతంగా ముందుకు నడిపిస్తూ నారా భువనేశ్వరి అందిస్తున్న సేవలను గుర్తించి లండన్ కు చెందిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ 'డిస్టింగ్విష్ ఫెలోషిప్' అరుదైన అత్యుత్తమ్మ అవార్డును అందించాలని నిర్ణయించటం ఆమె సేవలకు నజరానాగా ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అవార్డును గతంలో దేశానికి, సమాజానికి వెలకట్టలేని సేవలందించిన దివంగత రాష్ట్రపతి, మిసైల్మెన్ అబ్దుల్ కలాం, కిరణ్ బేదీ వంటి ప్రముఖులు అందుకున్నారని, 'డిస్టింగ్విష్ ఫెలోషిప్' అవార్డు అందుకుని మహనీయుల సరసన తమ సోదరి నిలవటం నందమూరి, నారా కుటుంబాల ప్రతిష్టను మరింత ఇనుమడింప చేశారన్నారు. ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ.. 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు' అనే పిలుపును స్ఫూర్తిగా తీసుకున్న నారా భువనేశ్వరి ఇటువంటి ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావటం ఎంతో గర్వకారణమన్నారు. భవిష్యత్తులో ఇదేస్ఫూర్తితో మా సోదరి భువనేశ్వరి పనిచేస్తూ సేవారంగంలో.. ప్రజాసేవలో పునీతమై ఎన్టీఆర్ కుమార్తెగా, సీఎం చంద్రబాబు సతీమణిగా చరిత్రలో తనకంటూ ఓ సువర్ణాధ్యాయాన్ని లిఖించుకోవాలని నందమూరి రామకృష్ణ ఆకాంక్షించారు.

## కనకదుర్గమ్మను దర్శించుకున్న కె.ఎస్. విశ్వనాథన్




**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. సోమవారం సాయంత్రం ఇంద్రకీలాద్రికి చేరుకున్న సంచాలకులు కెఎస్ విశ్వనాథన్ కు వేద పండితులు పూర్ణ కుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, వేద మంత్రోచ్చారణలతో అంతరాలయానికి తోడుకుని వెళ్లారు. ఆలయ ప్రధాన అర్చకులు అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచన మండ పంలో పూజారులు ఆశీర్వచనం అందించి అమ్మవా రి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ కు అందించారు.

## రైతుల ఇబ్బందులు పోగొట్టి రెట్టింపు గౌరవం వచ్చేలా చేస్తాం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభమైందని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అన్నారు. జీ+7 విధానంలో నిర్మించిన సీఆర్డీఏ భవనాన్ని సోమవారం ఉదయం 9.55 గంటలకు సీఎం చంద్రబాబు రాజధానికి భూములు ఇచ్చిన రైతులతో కలిసి ప్రారంభించారు. సీఆర్డీయే, ఏడీసీఎల్‌తో పాటు మున్సిపల్ శాఖకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే చోట నుంచి కార్యకలాపాలు నిర్వహించేలా ప్రభుత్వం భవన నిర్మాణాలు చేపట్టింది. ఈ కార్యాలయంలో ప్రారంభం అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారు. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టింది. రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని అమరావతిలో ఏర్పాటు చేశాం. రాజధాని నిర్మాణానికి భూమి కావాలి... ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించాం. భూమి కోసం ఎదురుచూ స్తున్న సమయంలో అమరావతి రైతులు నాకు దారి చూపారు. రాజధాని నిర్మాణానికి భూ సమీకరణ అనే కొత్త విధానాన్ని తెచ్చాం. సమీకరణ విధానాన్ని విజయవంతం చేసిన చరిత్ర అమరావతి రైతులదే. ప్రపంచంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ విధానం లేదు...మనమే ఈ విధానాన్ని తెచ్చాం... సక్సెస్ చేశాం. అమరావతి పనుల రీ-స్టార్ట్ తర్వాత మొదటిగా సీఆర్డీఏ బిల్డింగ్ ప్రారంభమైంది.. నాకు సంతోషంగా ఉంది. సీఆర్డీఏ భవన ప్రారంభం రాజధాని అభివృద్ధి యాత్రకు ఆరంభం."అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ్ల నరేంద్ర, కొలికపూడి శ్రీనివాసరావు, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రేపు ఎస్ వి ఎల్ క్రాంతి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈనెల15 బుధవారం అవనిగడ్డలోని ఎస్‌విఎల్ క్రాంతి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్. పి.నరేష్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో హెటిరో ల్యాబ్స్, జోయాలుక్కాస్ జ్యూవెలరీ, ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కోల్గేట్-పామోలివ్ ప్రైవేట్ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్సియల్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎల్ఎమ్ఎస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, మోహన్ స్పింటెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీనివాస ట్రాక్టర్స్-ఎస్కార్ట్స్ పవర్ ట్రాక్, అపోలో ఫార్మసీ, పేటీఎమ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, బంధన్ బ్యాంకు వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఫార్మసీ పూర్తిచేసిన 18 నుండి 35 సం వత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనము, ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, అక్టోబర్ 15న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి,తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్ నందు తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతో పాటు, సదరు జాబ్ మేళాకు రెజ్యూమ్ లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్, సర్టిఫికెట్లు జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 63006 18985, 79955 34572 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# యువజనోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** యువతలో కళా నైపుణ్యం, జాతీయభావం పెంపొందించడంలో భాగంగా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న జిల్లాస్థాయి యువజనోత్సవాలు జరగనున్నాయని.. వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశమందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి యువజనోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ కొత్తపేట కేబీఎన్ కళాశాలలో యువజనోత్సవాలు జరగనున్నాయని.. 2025, సెప్టెంబర్ 1 నాటికి 15-29 ఏళ్ల వయసు కలిగిన, జిల్లాస్థానికత ఉన్న యువత పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. వికసిత్ భారత్ జిల్లా స్థాయి - కల్చరల్ అండ్ ఇన్నొవేషన్ ట్రాక్ విభాగంలో ఫోక్ డ్యాన్స్, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, పొయెట్రీ, డిక్లమేషన్, ఇన్నొవేషన్ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన సంక్షేమాధికారి యు.శ్రీనివాసరావు తెలిపారు. ఔత్సాహికులు https://short-url.org/1gYpz లింక్ ద్వారా ఈ నెల 22లోపు పేర్లు నమోదు చేసుకోవాలని లేదా వేదిక వద్ద 23వ తేదీ ఉదయం పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయి విజేతలు, జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. పూర్తి వివరాలకు 9949522694, 9032115987 నంబర్లలో కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చని తెలిపారు.

# నగరంలో విస్తృతంగా డీసిల్టింగ్ పనులను చేపట్టాలి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరంలో వర్షపు నీటి నిల్వలు రోడ్డుపైన ఉండకుండా విస్తృతంగా డీసిల్టింగ్ పనులను చేపట్టాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా వన్ టౌన్ నైజాం గేట్ పాత రాజరాజేశ్వరి పేట ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో విస్తృతంగా డీసిల్టింగ్ పనులను చేయాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, పాత రాజరాజేశ్వరి పేట రైల్వే గేట్ వద్దన్న డ్రైన్ ను డ్రోన్ ద్వారా పరిశీలించి త్వరగా నిర్మాణ పనులను మొదలు పెట్టాలని అన్నారు, తీసిన వ్యర్ధాలను ఎప్పటికప్పుడు తొలగించాలని రోడ్డుపైన వ్యర్థాలను వంచకూడదని, వర్షం పడితే ఆ వ్యర్థాలే మళ్ళీ కాలువలోకి వెళ్లి మళ్లీ డీసిల్టింగ్ పనులు చేయవలసి వస్తుందని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే. అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ జాస్మిన్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ కల్తీ మద్యంపై సిబిఐ దర్యాప్తు చేయాలి

## వైసీపీ ఇన్చార్జి ఉప్పాల రాము డిమాండ్



**పెడన మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆదాయ వనరులు పెంచుతానని నారా చంద్రబాబునాయుడు అన్నాడని ఇప్పుడు కల్తీ మద్యంతో తమ పార్టీ నాయకుల ఆదాయ వనరులు పెంచేలా కుటీర పరిశ్రమల కల్తీ మద్యాన్ని తయారుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడని నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి ఉప్పాల రాము అన్నారు. ఈ మేరకు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కల్తీ మద్యంపై తాసిల్దార్ కార్యాలయంలో తమ పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా తమ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఉప్పాల రాము మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణాజిల్లా ఇబ్రహీంపట్నం లోను అన్నమయ్య జిల్లా ములకలచెరువులోను ఇటీవల కూటమి ప్రభుత్వ నాయకులు భారీ కల్తీ మద్యం తయారీ పరిశ్రమలను అధికారులు పట్టుకున్న విషయం ప్రజలకు తెలిసిందేనని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడెందుకు ఇటువంటి కల్తీ మద్యాన్ని తయారు చేయించి కోట్ల రూపాయలు ఆదాయాన్ని తమ పార్టీ నాయకుల జేబులు నిండేలా చంద్రబాబు నాయుడు చేస్తున్నాడని అన్నారు. ఈ కల్తీ మధ్యలో స్పిరిట్ రసాయనాలు వాడి ఆ యొక్క కల్తీ మద్యం సీసాలను బెల్టు షాపులకు సరఫరా చేయటం వల్ల నిరుపేద మద్యపాన ప్రీయులు ఆరోగ్యాలు పూర్తిగా దెబ్బతిని ప్రాణాలహరించే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో రెండు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేశాడని జగన్మోహన్ రెడ్డి 5 సంవత్సరాల పాలనలో కూడా అంత అప్పు రాష్ట్రానికి లేదని వాపోయారు. సిట్టు అధికారులతో దర్యాప్తు చేస్తానన్న చంద్రబాబు నాయుడు సిట్ అధికారంతో కాకుండా దానిని సిబిఐకి అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ నుండి జై చంద్రారెడ్డిని సస్పెండ్ చేయడంతో తప్ప పార్టీ నాయకుడు తప్పు చేసింది తామే ఒప్పుకున్నట్లు కాదా అని ప్రశ్నించారు. సంపద సృష్టిస్తానన్న చంద్ర బాబు నాయుడు తమ పార్టీ నాయకుల జేబుల్లోకి లక్షల కోట్ల రూపాయల సంపదను చేరవేరుస్తున్నాడని ఎద్దేవ చేశారు. ఏ పార్టీ అయినా సరే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే ప్రజలే తగిన బుద్ధి చెప్పక తప్పదని పేర్కొన్నారు. ఈ కల్తీ మద్యం వల్ల రాష్ట్ర మొత్తం మీద ఈ 14 నెలల్లో 432 మంది కల్తీ మద్యం తాగి మరణించారని వెంటనే వాళ్ళ కుటుంబాలను ఆదుకుని ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజల తరపు వైసీపీ ఎప్పుడు పోరాడుతూనే ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి, ఎంపీటీసీలు సర్పంచులు వైసీపీ కౌన్సిలర్లు,వైసిపి నాయకులు తదితరులు ఉన్నారు.





# ప్రమాద కారకాలుగా రోడ్డు మార్జిన్లలోని జనరేటర్లు

## తొలగిస్తామని తెలిపిన శానిటేషన్ అధికారులు

**గుడ్లవల్లేరు అక్టోబరు 13 మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు ప్రధాన రహదారి మార్జిన్లలో వున్న జనరేటర్లు ప్రమాద సంకేతాలుగా దర్శనమిస్తున్నాయి. టిటిడి కళ్యాణ మండపం, పాలకేంద్రం ఫంక్షన్ హాలు వద్ద, అర్బన్ బ్యాంకు సమీపాలలో జనరేటర్లను ప్రైవేటు వ్యక్తులు ప్రధాన రోడ్ల మార్జిన్లలో వదలివేసారు. దీంతో జనరేటర్లున్న ప్రాంతాల్లో ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ ఏర్పడినప్పుడు వృధ్ధులు, విద్యార్థినీ, విద్యార్థులకు, సైక్లిస్టులు, ద్విచక్రవాహన దారులకు ప్రమాదకరంగా మారాయి. ప్రైవేటు వ్యక్తులు తమ జనరేటర్లను ప్రధాన రహదారిపై విడిచిపెట్టడంతో అనేక ప్రమాదాలకు హేతువులుగా మారడాన్ని పంచాయతీ శానిటేషన్ అధికారి పరిశీలించారు. జనరేటర్ల యజమానులను పిలిపించి త్వరితగతిన ప్రధాన రహదారి మార్జిన్లలో వున్న జనరేటర్లను తీసివేయించి, ప్రమాదాలు జరుగకుండా చర్యలు చేపడతామని గుడ్లవల్లేరు పంచాయతీ శానిటేషన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అగినపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దాతల సౌజన్యంతో క్రీడా దుస్తులను సోమవారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొప్పన శ్రీనివాసరావు అధ్యక్షులు జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బ ప్రకాష్ చేతుల మీదుగా విద్యార్థులకు వీటిని అందజేశారు. స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు పి-4 పథకం కింద క్రీడా దుస్తులను సమకూర్చినట్లు ఈ సందర్భంగా ప్రకాష్ తెలిపారు. పాఠశాలలోని 23 మంది విద్యార్థులకు వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిగురుపాటి కృష్ణారావు, యలమంచిలి లాల్ కృష్ణ, వీరంకి వెంకటేశ్వరరావు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వేముల వెంకటేశ్వరరావు, వాడపల్లి సుబ్రహ్మణ్యం, ఎన్. వెంకటేశ్వరరావులతో పాటు ఉపాధ్యాయినీఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.




విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999